# కిట్స్‌లో ప్రాంగణ నియామకాలు

**మన తెలంగాణ/హసన్‌పర్తి :** కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ హైద్రాబాద్ కొలంబస్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు ప్రారంభమయ్యాయని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ వై.మనోహర్ తెలిపారు. సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎర్రగట్టు ప్రాంతంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పూల్ క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమానికి కొలంబస్ గ్రూప్ మేనేజర్ హెచ్‌ఆర్ సుష్మిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన సాంకేతిక నైపుణ్యత అందిపుచ్చుకొని ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలన్నారు. కరీంనగర్, వరంగల్ వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వీరికి వ్రాత పరీక్షతో పాటు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఫలితాలను త్వరలో ఆన్‌లైన్ ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో చాలా కంపెనీలు ముందుకు వస్తున్నాయని విద్యార్థులు ఎల్లప్పుడు సాంకేతిక పరిజ్ఞాన్ని నెమరువేసుకోవాలని సూచించారు. దీంతో పలు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్ట్ మేనేజర్ ఉదయ్, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్, పిఆర్‌ఓ ప్రభాకరాచారి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



కిట్స్ ఖంజనీరింగ్ కళాశాలలో కొలంబస్ గ్రూప్ ప్రతినిధులు

Tue, 19 June 2018
epaper.manatelangana.news/c/29639750

# 'కిట్స్'లో ప్రాంగణ నియామకాలు

**హసన్‌పర్తి, జూన్ 18:** ఎర్రగట్టుగుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం హైదరాబాద్‌కు చెందిన కొలంబస్ గ్రూప్ పూల్ కంపెనీ ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ విద్యార్థులకు రాతపరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఫలితాలను త్వరలో ఆన్‌లైన్ ద్వారా తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వై.మనోహర్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, ప్రొడక్ట్ మేనేజర్ ఉదయ్, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 19 June 2018
epaper.andhrajyothy.com/c/29639415

# కిట్స్‌లో ప్రాంగణ నియామకాలు

**భీమారం, జూన్18:** భీమారం ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ ఫైనలియర్ విద్యార్థులకు సోమవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొలంబస్ గ్రూపు హెచ్‌ఆర్ మేనేజర్ సుష్మిత ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలోని వివిధ కాలేజీల విద్యార్థులకు రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను ఆన్‌లైన్‌లో ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్, కంపెనీ ప్రొడక్ట్ మేనేజర్ ఉదయ్, కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ పబ్బా శ్రీకాంత్ పాల్గొన్నారు.



క్యాంపస్ సెలక్షన్‌లో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులు, తదితరులు

నమస్తే తెలంగాణ వరంగల్
Tue, 19 June 2018
epaper.ntnews.com/c/29639590







# కిట్స్ వరంగల్‌లో ప్రాంగణ నియామకాలు

భీమారం, జూన్ 18, మనంన్యూస్ః గ్రేటర్ వరంగల్ పరిధిలోని భీమారం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్, హైదరాబాద్‌కు చెందిన కొలంబస్ గ్రూపు పూల్ క్యాంపస్ డ్రైవ్‌ను సిల్వర్‌జూబ్లీ సెమినార్ హాల్‌లో నిర్వహించారని కిట్స్ డైరెక్టర్ వై.మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా కొలంబస్ గ్రూప్ హెచ్‌ఆర్ మేనేజర్ సుస్మిత మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని నేర్చుకోవాలని అన్నారు. సోమవారం కరీంనగర్, వరంగల్ నుండి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు 150మంది ఈ ప్రాంగణ నియమకాల్లో పాల్గొన్నారు. వీరికి రాత పరీక్ష, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఫలితాలను త్వరలో ఆన్‌లైన్‌లో తెలియపరుస్తున్నామని చెప్పారు. కిట్స్ డైరెక్టర్ మనోహర్ మాట్లాడుతూ ఇంకా చాలా కంపెనీలు కిట్స్ కళాశాలకు వస్తాయని, కావున విద్యార్థులు ఎల్లప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్ట్ మేనేజర్ ఉదయ్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మనం
Tue, 19 June 2018
epaper.manamnews.com/c/29639497